**పత్రికా ప్రకటన** **తేది.18-08-2018.**

## చెన్నుపాటి విద్య మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపిన విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ డిజి గారు

మాజీ పార్లమెంట్ సభ్యురాలు, ప్రముఖ సంఘ సేవకురాలు, మహిళాభ్యుదయవాది శ్రీమతి చెన్నుపాటి విద్యగారి మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఆంధ్రప్రదేశ్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ జనరల్ శ్రీ డి.గౌతమ్ సవింగ్ ఐపిఎస్ గారు.

ఐదు దశాబ్దాలుగా మహిళాభ్యుదయం కోసం అలుపెరుగని పోరాటం చేసి గాంధేయమార్గాన్ని అనుసరిస్తూ ఎంతోమంది భావిభారత మహిళలకు స్ఫూర్తిప్రదాతగా నిలిచారు.

నిరంతరం సమాజసేవకై పరితపిస్తూ విధి వంచితులు, అభాగ్యులైన మహిళలను తన అక్కున చేర్చుకొని గొప్ప సంఘసంస్కర్తగా ఎదిగారు. వాసవ్య మహిళామండలి ద్వారా సేవలు అందిస్తూ వేలాది మంది నిస్సాహయులైన ఆడవారికి అమ్మలా మారిన గొప్ప మానవతా మూర్తి. మహిళాసంక్షేమం, అభివృద్ధి రెండుకళ్ళుగా భావించిన దర్శనికురాలు చెన్నుపాటి విద్యగారు, ఎంతో మంది మహిళలకు మార్గదర్శిగా నిలిచిన విద్యగారు లేని లోటు తీర్చలేనిది.

విద్యగారితో కలిసి అనేక సామాజిక సేవ కార్యక్రమాల్లో పాల్గోనడం నా అదృష్టంగా భావిస్తున్నాను. సమాజికసేవ విషయంలో ఆవిడ చూపే నిబద్ధత, పట్టుదల నాలో స్ఫూర్తిని రగిలించాయి. విద్యగారి ఆశయాలను కొనసాగిస్తూ, స్ఫూర్తిరగిలించే ఆవిడ ఆలోచనలను భావి తరాలకి తెలియజేసేలా చేయడమే ఆమెకు ఇచ్చే అసలైన నివాళిగా భావిస్తున్నాను.

చెన్నుపాటి విద్యగారి పవిత్ర ఆత్మకి శింతి చేకురాలని భగవంతుడిని ప్రార్ధిస్తూ, వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలియజేసుకుంటున్నాను

-- xx --